క్లుప్తంగా

బాధ్యతలు స్వీకరించిన సీఐ, డీఐ



సీఐ వినాయక్‌రెడ్డి

శంకర్‌పల్లి: శంకర్‌పల్లి సీఐగా వినాయక్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈయన సంగారెడ్డి జిల్లా బీడీఎల్(బానూర్) పోలీస్ స్టేషన్‌లో సీఐగా పని చేశాడు. శంకర్‌పల్లిలో పనిచేసిన సీఐ ప్రసన్న కుమార్ పదోన్నతిపై వెళ్లాడు. కాగా శంకర్‌పల్లి డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా ప్రేమ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు.

నూతన సీఐను సన్మానించిన నేతలు



చేవెళ్ల పీఎస్ ఎస్‌హెచ్‌ఓ సీఐ లక్ష్మారెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

చేవెళ్ల: చేవెళ్ల పీఎస్ ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు స్వీకరించిన సీఐ లక్ష్మారెడ్డిని కాంగ్రెస్ నాయకులు బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని సూచించారు. సీఐని కలిసిన వారిలో చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ డి.వెంకట్‌రెడ్డి, పార్టీ నాయకులు ఆగిరెడ్డి, మధుసుధన్‌గుప్తా, జంగారెడ్డి, శ్రీనివాస్, మల్లారెడ్డి, దర్శన్, దామోదర్‌రెడ్డి, రవీందర్ రెడ్డి, తదితరులున్నారు.

ఆర్థికసాయం అందజేత

కేశంపేట: మండల పరిధిలోని చౌలపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి జింకల మల్లేశ్ మృతి చెందాడు. మృతుడిది నిరేపద కుటుంబమవ్వడంతో అంత్యక్రియల నిమిత్తం ఎంపీపీ రవీందర్ యాదవ్ రూ.5వేలు, స్త్రీశిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ విశాలరెడ్డి రూ.5వేలు, షాద్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణగౌడ్ రూ.5వేల చొప్పున ఆర్థికసాయం అందించారు. ఈ నగదును బుధవారం మండల కోఆప్షన్ సభ్యులు జమాల్‌ఖాన్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సత్యనారాయణ, యదగిరి, శ్రీశైలం, రామకృష్ణ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్యవంత జీవనం



యోగా గురువులను సన్మానిస్తున్న శిక్షకులు

షాద్‌నగర్: గురు పౌర్ణమి సందర్భంగా పతంజలి యోగా సమితి ఆధ్వర్యంలో ఆర్టీసీ కాలనీ జెడ్పీహెచ్‌ఎస్‌లో యోగా గురువులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యోగా గురువులు సూరం రామయ్య, మఠం గవ్వయ్య, ఉమను శిక్షకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం యోగా గురువులు మాట్లాడుతూ.. యోగా సాధనతో ఆరోగ్యవంతం జీవనం సాధ్యమన్నారు. ప్రతీ ఒక్కరు రోజులో కొంత సమయాన్ని యోగాకు కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దుగ్గి శేఖర్, సురేశ్, శివరాజ్, యాదగిరి, శ్రీశైలం, ప్రశాంత్, రంగారెడ్డి, వినోద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

జాగృతి మాజీ అధ్యక్షుడి మృతి



సత్యనారాయణ యాదవ్(ఫైల్)

షాద్‌నగర్‌రూరల్: తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, జాగృతి మాజీ అధ్యాక్షుడు సోలీపూర్‌కు చెందిన గడ్డంసత్యనారాయణయాదవ్(48) బుధవారం మృతి చెందారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మలిదశ ఉద్యమంలో నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వం నిర్వహించే బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయడంలో ఆయన ఎంతో కృషి చేసేవారు. ఆయన మృతికి బీఆర్‌ఎస్ నాయకులు, జాగృతి నాయకులు సంతాపం తెలిపారు

మృతుల కుటుంబాలకు నేతల పరామర్శ

షాద్‌నగర్‌రూరల్: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుల కుటుంబాలను బుధవారం బీఆర్‌ఎస్ నేతలు పరామర్శించారు. మండల పరిధిలోని ఎలికట్ట గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు జంగం రాజు, తోకల మధు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బీఆర్‌ఎస్ యువనేత మురళీకృష్ణ యాదవ్ మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యువకులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు అన్ని వేళలా అండగా ఉంటామన్నారు. పరామర్శించిన వారిలో సర్పంచ్ సాయిప్రసాద్ యాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, యాదయ్య, నర్సింహ, శంకర్, అశోక్, రాజు తదితరులు ఉన్నారు.



చెరువును తలపిస్తున్న క్రికెట్ గ్రౌండ్

చెరువు కాదండోయ్..!

మొయినాబాద్‌లో బుధవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. మండల కేంద్రంతోపాటు పెద్దమంగళారం, సురంగల్, ముర్తూజగూడ, చిలుకూరు, హిమాయత్‌నగర్, అజీజ్‌నగర్, ఎనికేపల్లి, నాగిరెడ్డిగూడ, బాకారం తదితర గ్రామాల్లో మధ్యాహ్నం 3గంటల సమయంలో కురిసిన వర్షానికి రోడ్లపై, మైదానాల్లో నీళ్లు నిలిచాయి. పట్టణ సమీపంలోని ఓ క్రీడా మైదానం భారీ వర్షానికి చెరువును తలపించింది.

– మొయినాబాద్



వెంకటాపూర్ వద్ద బంగారు వర్ణంలో ఆకాశం

బంగారు వర్ణంలో కనువిందు!

సాయంకాలం... సూర్యుడు అస్తమించే సమయంలో ఆకాశం రంగు మారి కనువిందు చేసింది. బుధవారం సాయంత్రం మండలంలోని వెంకటాపూర్ వద్ద సూర్యుడు అస్తమించే సమయంలో ఆకాశమంతా ఒక్కసారిగా పసుపుపచ్చ రంగులో మారింది. ఓ పక్క వర్షంతో కారుమబ్బులుండగా.. పడమటి దిక్కున మాత్రం బంగారు వర్ణంలో వెలుతురు ప్రకాశించింది. దీంతో స్థానికులు ఈ దృశ్యాన్ని ఆసక్తిగా తిలకించారు.

– మొయినాబాద్

అ‘పూర్వ’ సమ్మేళనం

చేవెళ్ల: పదేళ్ల తరువాత పదోతరగతి విద్యార్థులు కలుసుకున్నారు. మండల పరిధిలోనలి కమ్మెట జెడ్పీహెచ్‌ఎస్‌లో 2012–13లో పదోతరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఓ ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. వారి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు.



గురువులతో కమ్మెట జెడ్పీహెఎస్ 2012-13 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు

తొమ్మిదేళ్లలో బాధలకు విముక్తి



తిర్మలాపూర్‌లో పర్యటిస్తున్న అవినాశ్‌రెడ్డి

జెడ్పీటీసీ సభ్యుడు అవినాశ్‌రెడ్డి

షాబాద్: బీఆర్‌ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో అరవై ఏళ్ల బాధలు తీరాయని షాబాద్ జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండల పరిధిలోని తిర్మలాపూర్, రేగడిదోస్వాడ, మక్తగూడ గ్రామాలల్లో పల్లె పల్లెకు పట్నం అవినాశ్‌రెడ్డి కార్యక్రమాని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తోందదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజలకు వివరించాలని సూచించారు. షాబాద్‌ను ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు శ్రీధర్‌రెడ్డి, రాములు, శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ సభ్యురాలు పార్వతమ్మ, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింగ్‌రావు, సహకార సంఘం వైస్ చైర్మన్ మల్లేశ్ , రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు పీసరి సతీశ్‌రెడ్డి, మాజీ చైర్మన్లు వెంకటయ్య, శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ నాయకులు రాజేందర్‌గౌడ్, యాదయ్య, రమేశ్‌యాదవ్, శ్రీరాం రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, లక్ష్మయ్య, శ్రీశైలంగౌడ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభివృద్ధికి దాతలు సహకరించాలి

కౌన్సిలర్ లావణ్య

శంకర్‌పల్లి: విద్యార్థులు చిన్ననాటి నుంచే లక్ష్యాన్ని ఏర్పరుచుకుని దాన్ని సాధించేందుకు శ్రమించాలని 10వ వార్డు కౌన్సిలర్ బొడ్డు లావణ్య అన్నారు. బుధవారం ఆమె సింగాపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అభివృద్ధికి ప్రతీ ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సంతోశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్ ఫౌండేషన్ చేయూత

కేశంపేట: మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం నోట్ పుస్తకాలను అందించారు. విద్యార్థులు దాతల సహకారాన్ని వినియోగించుకుని ఉన్నతంగా ఎదగాలని ఎస్ ఫౌండేషన్ సభ్యులు నవీన్‌కుమార్, కిరణ్‌కుమార్, లింగం సూచించారు. ఈ కార్యక్రమంలో బాలీశ్వర్, శివకుమార్, శ్రీనివాస్, శేఖర్‌రెడ్డి, విజేందర్‌రెడ్డి, మల్లేశ్‌గౌడ్, పాఠశాల హెచ్‌ఎం సుచిత్రాదేవి, ఉపాధ్యాయులు లక్ష్మి, దేవి ప్రసూన, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



శంకర్‌పల్లి: నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ లావణ్య



కేశంపేట: దాతలు ఇచ్చిన నోట్ పుస్తకాలతో విద్యార్థులు

స్పందించకుంటే నిరవధిక సమ్మె



ఎంఈఓకు సమ్మె నోటీసు అందజేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్

మొయినాబాద్: తమ సమస్యల పరిష్కారం కోసం మధ్యాహ్న భోజన కార్మికులు ఈ నెల 10, 11, 12 తేదీల్లో టోకెన్ సమ్మె నిర్వహిస్తున్నట్లు మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు సీహెచ్. ప్రవీణ్‌కుమార్ వెల్లడించారు. ఈ మేరకు బుధవారం మండల విద్యాధికారి వెంకటయ్యకు మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13 లోగా ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై స్పందించకుంటే 14 నుంచి నిరవధిక సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు సుధ, యాదమ్మ, లక్ష్మమ్మ, సంతోషమ్మ, ఇందిర, రహిమాబేగం, విజయలక్ష్మి, లక్ష్మి, శోభారాణి, వసంత, మాణెమ్మ, నిర్మల, సుజాత పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్‌తోనే రాజకీయ చైతన్యం

సంఘం జిల్లా కో కన్వీనర్ సురేశ్

కేశంపేట: ఎమ్మార్పీఎస్‌తోనే ప్రజలకు రాజకీయ చైతన్యం వస్తుందని సంఘం జిల్లా కో కన్వీనర్ గ్యార సురేశ్ అన్నారు. ఈ నెల 7న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బుధవారం కార్యకర్తలకు మండల కేంద్రంలో అవగాహన సమావేశంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సురేశ్ మాట్లాడుతూ.. ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అధ్వర్యంలో 29 ఏళ్లుగా ఉద్యమాలను చేపట్టి ప్రజల పక్షాన నిలించిదన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు శ్రీను, మల్లయ్య, కేశవులు, మధు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సురేశ్

ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం

సర్పంచ్ సాయిప్రసాద్‌యాదవ్

షాద్‌నగర్‌రూరల్: గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ సాయిప్రసాద్‌యాదవ్ అన్నారు. బుధవారం ఫరూఖ్‌నగర్ మండలం ఎలికట్ట గ్రామంలోని 3వ వార్డులో గ్రామ పంచాయితీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశల వారీగా గ్రామ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమానికి సర్పంచ్ సాయిప్రసాద్‌యాదవ్ హాజరై సీసీ రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీశైలం , వార్డు సభ్యుడు నర్సింహ, సింగిల్ విండో డైరెక్టర్ మల్లేశ్, నాయకులు భీమయ్య, ఆంజనేయులు, ఆజం, యాదయ్య, శ్రీను, సురేశ్, శివ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

షాబాద్: మండల పరిధిలోని మద్దూరు గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం రాంసింగ్ తండాలో సర్పంచ్ నరేందర్‌రెడ్డి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాధాన్యతా క్రమంలో గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు రాంరెడ్డి, ఉపసర్పంచ్ రవినాయక్, సుధాకర్, బాల్‌రాజ్, రమేశ్, రాంరెడ్డి, గ్రామస్తులు తదితరులున్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.75వేల విరాళం



ప్రతాప్‌రెడ్డితో దేవునిబండ తండావాసులు

షాద్‌నగర్: మండల పరిధిలోని మొగిలిగిద్దలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి దేవశ్రీ పరిశ్రమ యాజమాన్యం రూ.75 వేల విరాళం ప్రకటించింది. ఈ మేరకు పరిశ్రమ జీఎం అరవింద్ శుక్లా బుధవారం ఆలయ కమిటీ సభ్యులకు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కక్కునూరి వెంకటేష్‌గుప్తా, అన్మారి వెంకటయ్య పాల్గొన్నారు.

రూ.లక్ష ప్రకటించిన మాజీ ఎమ్మెల్యే

మండల పరిధిలోని దేవునిబండ తండాలో నిర్మిస్తున్న హనుమాన్ ఆలయ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి ఆలయాభివృద్ధి కమిటీ సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన్ను ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. దీంతో స్పందించిన ఆయన రూ.లక్ష విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు పూర్వవైభవం

పీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్



కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న వీర్లపల్లి శంకర్

కొందుర్గు: జిల్లేడ్‌చౌదరిగూడ మండలం లచ్చంపేట గ్రామంలో బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలతో పాటు వివిద పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరారని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కావలి రాజు అన్నారు. బుధవారం పార్టీలో చేరిన వారికి పీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ వారికి కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయమన్నారు. బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీల నుంచి నాయకులు కాంగ్రెస్‌లో స్వచ్ఛందంగా చేరుతున్నారన్నారు. ఈ సమావేశంలో నాయకులు చంద్రశేఖర్, పురుషోత్తం రెడ్డి, దామోదర్, వెంకట్‌రాములు, వెంకటనర్సింహారెడ్డి, అన్వర్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

హెల్త్ క్యాంపులతో పేదలకు మేలు

పామెన సర్పంచ్ మల్లారెడ్డి



వైద్య శిబిరంలో పాల్గొన్న డాక్టర్ల బృందం

చేవెళ్ల: హైదరాబాద్‌కు చెందిన వెల్‌స్పన్ గ్రూప్, తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోనలి పామెన గ్రామంలో మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో ఆర్థోపెడిక్స్, ఆప్తాల్మాలజీ, గైనకాలజీ, పీడియాట్రిక్స్, డెర్మటాలజీ, సైకియాట్రీ, జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్‌లతోసహా ఎనిమిది వేర్వేరు విభాగాలకు చెందిన ప్రత్యేక వైద్య నిపుణుల బృందం వైద్య పరీక్షలు నిర్వహించింది. ఈ శిబిరంలో వైద్యులు సూచించిన మందులను రోగులకు ఉచితంగా అందించడంతో పాటు పలువురికి శస్త్ర చికిత్సల కోసం ఆస్పత్రులకు సిఫారసు చేశారు. ఈ శిబిరంలలో పామెన సర్పంచ్ మల్లారెడ్డి, పీఎంఆర్ ఆస్పత్రికి చెందిన వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పోరాటాలకు సిద్ధంకండి

కొందుర్గు: రాష్ట్రంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడేందుకు సమాయత్తం కావాలని సీపీఐ మండల కార్యదర్శి రాయికంటి గోపాల్ బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ కార్మికులు గ్రామాల్లో అనేక ఇబ్బందులు పడుతున్నారని, సరైన వేతనాలు ఇవ్వడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి సమస్యలపై పోరాడేందుకు గురువారం నుంచి మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని, అన్ని గ్రామాల కార్మికులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

మోదీ పాలనలో దేశానికి గుర్తింపు

- బీఆర్‌ఎస్ పాలనలో ప్రజలు విసిగిపోయారు
- బీజేపీ విస్తారక్ భువనేశ్వరి

షాద్‌నగర్: మోదీ పాలనతో ప్రపంచంలో దేశానికి ప్రత్యేక గుర్తింపు లభించిందని బీజేపీ విస్తారక్‌లు భువనేశ్వరి అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మేరా బూత్ సబ్‌సే మజ్బూత్ కార్యక్రమానికి అతిథులుగా విస్తారక్‌లు భువనేశ్వరి, పెరిగశ్‌స్వామి, రాజేంద్రన్, సెంథల్‌కుమార్‌లు విచ్చేశారు. ముగింపు కార్యక్రమం సందర్భంగా వారిని పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విస్తారక్‌లు మాట్లాడుతూ.. రాష్ట్రంలో నియంత పాలన సాగుతోంద న్నారు. ప్రజలు బీఆర్‌ఎస్ పాలనకు చరమగీతం పా డేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసినా.. రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. పార్టీ కార్యకర్తలు బూత్‌లను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీవర్ధన్‌రెడ్డి, వెంకటేష్ గుప్తా, మిథున్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, వంశీకృష్ణ, వెంకటేశ్, శ్రీనివాస్, మురళి, మనోహర్‌రెడ్డి, రుషికేశ్, నర్సింహ యాదవ్, వెంకటేశ్‌యాదవ్, కుర్మయ్య, సుధాకరప్ప, శ్రీనివాస్‌చారి, శివకుమార్ పాల్గొన్నారు.



షాద్‌నగర్: విస్తారక్‌లను సన్మానిస్తున్న బీజేపీ నేతలు

రాష్ట్రంలో బీజేపీదే అధికారం

చేవెళ్ల: కేంద్రంలో ప్రధాని మోదీ పాలనతో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని.. త్వరలో రాష్ట్రంలో బీజేపీదే అధికారమని పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు వర్రి తులసీరాం విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో షాబాద్ చౌరస్తా నుంచి శంకర్‌పల్లి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ ఆధ్వర్యంలో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈ ర్యాలీ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అనంత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కృష్ణ, సత్యనారాయణ, అభిలాష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఎస్సీ, బీసీ సెల్ కమిటీల ఎన్నిక

షాద్‌నగర్: మండల పరిధిలోని విఠ్యాల గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ బీసీ, ఎస్సీ గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీసీ సెల్ అధ్యక్షుడిగా శ్రీశైలం, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాజు, ఉపాధ్యక్షుడిగా రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా శివరాజ్, కార్యదర్శిగా కుమార్, కోశాధికారిగా రామకృష్ణలను ఎన్నుకున్నారు. ఎస్సీ సెల్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా నర్సింలు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శివకుమార్, ఉపాధ్యక్షుడిగా చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా కృష్ణ, కార్యదర్శులుగా నిర్మల్, నరహరి, నర్సింలును ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్ నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, బీసీ సెల్ మండల కమిటీ అధ్యక్షులు నాగి సాయిలు, బసప్ప, నెహ్రూనాయక్, జగన్, లింగం, వెంకటేశ్, మొయినొద్దీన్, నజీర్, వెంకట్‌రెడ్డి, శ్రీకాంత్, చంద్రశేఖర్, నందమయ్య తదితరులు పాల్గొన్నారు.



నూతన కమిటీ సభ్యులకు నేతల సన్మానం

ఈటలకు శుభాకాంక్షల వెల్లువ

షాద్‌నగర్: బీజేపీ రాష్ట్ర ఎన్నికల నిర్వాహణ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను బుధవారం షాద్‌నగర్ బీజేపీ నేతలు ఘనంగా సన్మానించారు. షామీర్‌పేట్‌లోని ఆయన స్వగృహానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీవర్ధన్ రెడ్డి, అందెబాబయ్య, నర్సింహగౌడ్, వెంకటేశ్, బాలరాజు, శ్రీనివాస్‌చారి, హన్మంత్ తదితరులున్నారు.

ఈటలకు ఘన సన్మానం

చేవెళ్ల: బీజేపీ రాష్ట్ర ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను చేవెళ్ల మండల బీజేపీ నాయకులు కలిసికారు. ఈ సందర్భంగా ఆయన్ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన్ను కలిసిన వారిలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కంజర్ల ప్రకాశ్, జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, పార్టీ అధ్యక్షుడు పాండు రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి అనంత్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, మండల విస్తారక్ నర్సింహ, నాయకులు శ్రీపాల్‌రెడ్డి, కృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, ఉమాశంకర్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, కృష్ణమోహన్, మధుకర్‌రెడ్డి, జై సింహారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీకాంత్, శివశంకర్, నరేందర్‌రెడ్డి, చిన్నగౌడ్ తదితరులున్నారు.



షాద్‌నగర్: రాజేందర్‌ను సన్మానిస్తున్న నేతలు



చేవెళ్ల: ఈటల రాజేందర్‌తో కలిసిన నాయకులు